క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్, తోకలపల్లి గ్రామాల్లో ఏకశిల, లక్ష్మీనరసింహ హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన ప్రజలకు డాక్టర్లు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ తేజ, జనవికాస సెంటర్ మేనేజర్ ఎండీ ఖాజాని, సీవో ఆర్డినేటర్లు లీలా, రజిత తదితరులు ఉన్నారు.

డీపీవోపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్నసత్యప్రసన్న, వెంకట్రామిరెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో శ్రీహనుమాన్ దేవాలయం నిర్మాణానికి అనుమతులిచ్చిన జిల్లా పంచాయతీ అధికారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆదివారం విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ సమీపాన నిర్మిస్తున్న ఆలయం వద్ద వెంకట్రామిరెడ్డితో నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలోని పల్లెప్రకృతి వనంలో చెట్లు నరికినా పట్టించుకొని డీపీవో ఇప్పుడు అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తన ఇంటికి ఇబ్బంది కలుగుతుందని విన్నవించుకున్నప్పటికీ హద్దులు తప్పుగా నిర్ణయించారని, డీపీవో చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

మినీ ట్యాంకుబండ్‌గా ఏర్పాటు చేయాలి



చెరువు వద్ద మాట్లాడుతున్న జగన్,అంజిరెడ్డి

గన్నేరువరం: గన్నేరువరంలోని పెద్ద చెరువును మినీ ట్యాంకుబండ్‌గా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్మోహన్, సీపీఐ జిల్లా కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పెద్ద చెరువును సందర్శించిన అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చెరువు సుందరీకరణతో పాటు బతుకమ్మ ఘాటు నిర్మించాలన్నారు. చెరువు కింద మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌తో ఆహ్లాదకరంగా ఉంటుందని చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో కొట్టె భూమయ్య, గొల్లపల్లి రవి, కొట్టె నర్సయ్య, పుల్లెల రాము, బొడ్డు రాకేశ్, దొగ్గలి రాజు, కయ్యం శ్రీకాంత్, కొలుపుల అనీల్, మంగళరాపు కృష్ణకాంత్, బొమ్మ శ్రీను, మంగళరాపు సాయి, సందనవేని ఐలయ్య, బోయిని తిరుపతి పాల్గొన్నారు.

విశిష్ట ప్రతిభా పురస్కారం

చొప్పదండి: మండలంలోని రాగంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ గంగాధర నర్సయ్య రాష్ట్రస్థాయి శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని శాలివాహన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో శాలివాహన ఉత్తమ గురువులను ఎంపిక చేసి అవార్డును ప్రదానం చేశారు. జే. పూర్ణచందర్‌రావు, ఇటిక్యాల వీరయ్య, తదితరులు హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు అవార్డును ప్రదానం చేశారు.

శ్మశాన వాటికకు దారేది?

- ఫ్లైఓవర్ నిర్మాణంతో దారిలేని వైనం
- అంత్యక్రియలు నిర్వహించడానికి అవస్థలుపడుతున్న తాడికల్ గ్రామస్తులు



వరిపొలాల మధ్యలో వైకుంఠధామం

తాడికల్‌లో ఫ్లైఓవర్ నిర్మాణంతో దారిలేని వైకుంఠధామం

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామానికి దారి లేకుండా అయింది. కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పనుల్లో భాగంగా తాడికల్ గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లే దారిలో ఫ్లైఓవర్ నిర్మించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మనిషి పుట్టుకకు ఎంతో చావుకు అంతే ప్రాధాన్యం ఉంది. కానీ ఈ ఊరిలో ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు, బంధువులు ఎన్నో అవస్థలు పడాల్సిందే. గ్రామస్తులు చనిపోతే వాగు ఒడ్డుకు అంత్యక్రియలు నిర్వహించేవారు ఈనేపథ్యంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తాడికల్ వాగు పక్కన శ్మశానవాటిక నిర్మించింది. శ్మశానవాటికకు వెళ్లేదారిలో ఫ్లైఓవర్ నిర్మించడంతో దారి లేకుండా పోయింది. దీంతో ఎవరైనా చనిపోతే రైతులు పొలాల్లో నుంచి వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకులు ఇసనైనా స్పందించి ప్రత్యామ్నాయం చూపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం, తదితరులు

గంగాధర: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఏర్పాటు చేసిన బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని మధురానగర్ చౌరస్తా(గంగాధర చౌరస్తా)లో నూతనంగా ఏర్పాటు చేసిన కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు బ్రాంచ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఖాతాదారులకు అందుబాటులోకి బ్యాంకును తీసుకురావడం అభినందనీయమని, రైతుల పంట రుణాలు, ఖాతాదారుల స్వల్ప, దీర్ఘకాలిక, స్వయం ఉపాధి కోసం రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలని సూచించారు. ప్రారంభోత్సవంలో కలెక్టర్ పమేలా సత్పతి, బ్యాంకు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 15న జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆదివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, గ్లోబల్ షోటో కాన్ కరాటే డు ఇండియా గౌరవధ్యక్షుడు అంబాల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ యాదగిరి నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్, అంబేడ్కర్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్ హుస్సేన్, జ్యోతిరావుఫూలే కమిటీ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్‌అలీమ్, ఎర్ర బజ్జు నారాయణ, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ సలీం ఉన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ

పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఈ నెల 23 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నామని ఎంఈవో కె. శ్రీనివాస్‌రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సొల్లు సారయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. అండర్-14, 17 విభాగంలో బాలబాలికలకు పోటీలు ఉంటాయని, ఆసక్తిగల క్రీడాకారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి



హుజూరాబాద్‌లో సభ్యత్వ నమోదులో..



శంకరపట్నం: కేశపట్నంలో...



మానకొండూర్: గంగిపల్లిలో...

హుజూరాబాద్: బీజేపీ సభ్యత్వ నమోదులో నాయకులు, కార్యకర్తలు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 46, 48 పోలింగ్ బూత్‌ల్లో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున సభ్యత్వ నమోదు జరుగుతుందని, అన్నివర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కొద్దిరోజుల్లోనే దేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల నూతన సభ్యత్వాలు వచ్చాయని, పార్టీ నిర్దేశించిన పదికోట్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్‌రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా సెక్రటరీ నిర్మల, 46 బూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, కో కన్వీనర్లు రాజశేఖర్, శశిధర్, సీనియర్ నాయకులు రమేశ్, సమ్మయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు గ్రామంలో తిరుగుతూ పలువురికి సభ్యత్వం కల్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరాచారి, కార్యవర్గ సభ్యులు తిరుపతి రాజు, నాయకులు రత్నాకర్, విజయ ప్రసాద్‌రాజు, వంగ గోపాల్, స్వామి, రాములు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో పలువురు బీజేపీ సభ్యత్వం స్వీకరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ప్రతి బూత్‌లో మూడు వందలకుపైగా సభ్యత్వం చేయించాలని బూత్ కన్వీనర్లకు సూచించారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, అనిల్, దిలీప్ తదితరులు ఉన్నారు.

కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి



నూతన కమిటీ సభ్యులు

తిమ్మాపూర్: రాష్ట్రంలోని అన్ని గురుకుల సొసైటీల నిర్వహణకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రౌతు అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. వాగేశ్వరి కళాశాలలో టీజీపీఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గురుకుల సొసైటీలలో ఒకే సమయం, పనివిధానం అమలుచేయాలని ఆయన కోరారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు.

టీజీపీఏ నూతన కమిటీ...

ఈ సందర్భంగా టీజీపీఏ మైనారిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా నిమ్మల జితేందర్ , ప్రధాన కార్యదర్శిగా రంగు స్వప్న, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య, జ్యోతి, కరీంనగర్ జిల్లా టీజీపీఏ అధ్యక్షులుగా మైనారిటీ సంక్షేమం విభాగానికి చెందిన పిడిశెట్టి సంపత్, మోనికా సోనీ మహిళావిభాగం కార్యదర్శిగా, శ్రీధర్, రాష్ట్ర సలహాదారుగా, కుమార స్వామి, తిరుపతి, జిల్లా సలహాదారులుగా రాజేశం, (బీసీ సంక్షేమం,) ఉదయ్(సాంఘిక సంక్షేమం) పద్మ(గిరిజన సంక్షేమం), విద్యాసాగర్‌ను ఎన్నుకున్నారు.

కురుమ సంఘం కార్యవర్గం



నియామకమైన నూతన కార్యవర్గం

తిమ్మాపూర్: మండలంలోని పోలంపల్లి కురుమ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుంటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా పెద్ది శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఉప్పారపు కుమార్, సంయుక్త కార్యదర్శిగా గుంటి రవి పాలకవర్గ సభ్యులుగా పెద్దికొమురయ్య, గుంటి బక్కయ్య, తిరుపతి, ముత్త ఎల్లస్వామి, కోట కొమురయ్య, పెద్ది కొమరయ్య, ప్యాట ఎల్ల స్వామి పబ్బాల మల్లేష్ ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మాజీ ఎంపీటీసీ రమేష్ అభినందించారు.

బియ్యం అందజేత

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరవై ఐదుకిలోల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సమ్మన్న, శ్రీనివాస్, రాయవేన సంపత్, వీన వెంకటేశ్, ఆంజనేయులు తదితరులున్నారు.



ఎన్నం మునీందర్, చొప్పదండి

చొప్పదండి: పట్టణ శివారులోని డీ 86 ఉప కాలువలో గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ ఉపకాలువలో గడ్డి, పిచ్చి మొక్కలను సంబంధిత అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారానైనా తొలగించాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో, చొప్పదండి సెల్ నం : 99518 32435

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

సంక్షిప్త వార్తలు

✦ **అర్హులకు ఇళ్లు కట్టించాలి**

సైదాపూర్: దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి పంపిణీ చేయాలని మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట్రాజం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఏళ్లుగా నిరుపేదలు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి ఒక్క ఇల్లు మంజూరు చేయలేదన్నారు.

✦ **'రైతు భరోసాకు ఎగనామం'**

వీణవంక: వానాకాలం ముగుస్తున్నప్పటికీ రైతుభరోసా డబ్బులు ఖాతాలో జమ చేయకపోవడం బాధాకరమని బీఆర్‌ఎస్ మండల నాయకుడు గొట్టిముక్కుల రవీందర్‌రావు అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో మాట్లాడారు. గతంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమయ్యేవని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తర్వాత రైతుభరోసా పథకానికి ఎగనామం పెట్టిందని విమర్శించారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని, ప్రభుత్వానికి రైతుల గోస తప్పదని అన్నారు.

✦ **కారు, బైక్ ఢీ: ఇద్దరికి తీవ్రగాయాలు**

శంకపట్నం: మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో ఆదివారం కారు, బైక్ ఢీకొన్నాయి. ఈప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. మొలంగూర్ గ్రామానికి చెందిన గూళ్ల సదయ్య, పూదరి స్వామి బైక్‌పై కొత్తగట్టు నుంచి స్వగ్రామం వెళ్తుండగా కరీంనగర్ వైపు వెళ్తున్న వ్యక్తి కారుతో ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయాడు. వెంటనే స్థానికులు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

✦ **'డబుల్'పై నేడు ధర్నా**

చొప్పదండి: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు మంజూరు చేయకపోవడంపై బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం ధర్నా నిర్వహించనున్నట్లు పట్టణశాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం రెండు పడక గదులను అసంపూర్తిగా వదిలేయగా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై నిరసన వ్యక్తం చేయనున్నామని, లబ్ధిదారులు, పేదలు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

✦ **మనోభావాలు దెబ్బతీయొద్దు**

గన్నేరువరం: తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీపై హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని బీజేపీ నాయకుల అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మైలారం లోని శివాజీ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు రామచంద్రం, శ్రీనివాస్‌గౌడ్, రాజు, చంద్రశేఖర్‌గౌడ్, జగన్, రాజుకుమార్, సంపతి, అనిల్, నర్సయ్య, లింగయ్య ఉన్నారు.

✦ **పదినెలల్లోనే రూ. వేల కోట్లు**

సైదాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందిందని డీసీసీ అధికార ప్రతినిధి, మ్యాకల రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. మండలంలోని ఎలబోతారంలో ఆదివారం డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్, సైదాపూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ వేర్వేరుగా విలేకర్లతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన పదినెలల్లోనే నియోజకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.వేలకోట్లు నిధులు మంజూరు చేయించారని, సతీశ్‌కుమార్, తండ్రి లక్ష్మీకాంతారావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండలంలో చెప్పుకోవడానికి ఒక్క పని చేయలేదన్నారు.

✦ **నగదు అందజేత**

శంకరపట్నం: మండలంలోని తాడికల్ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కచ్చకాయల సంపత్ ఇటీవల మృతిచెందగా ఆదివారం బీమా సొమ్ము రూ.70,000 మృతుడి నిభార్య తిరుమలకు సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి అందజేశారు. శ్రీనివాస్,సంపత్, ఎల్లయ్య, కుమార్, మొగిళి,చంద్రమౌళి,ఓదెలు,ఆనందరెడ్డి,శ్రీనివాస్,రఫీ,రమేశ్‌లు ఉన్నారు.

మానకొండూర్: మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి జ్యోతి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం వెన్నో ట్రస్టు ద్వారా ఆదివారం రూ. పదివేలు అందజేశారు. తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల సంఘం అధ్యక్షులు లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగిరి జగద్వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

✦ **విద్యుత్ సరఫరాకు అంతరాయం**

శంకరపట్నం: మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో కన్నాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఫ్యూజులు ఎగిరిపోవడం తోపాటు మంటలు వచ్చాయి. దీంతో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ముత్తారంలో గాలులకు ఫ్లడ్‌లైట్ విద్యుత్ వైర్లపై పడి మంటలు చెలరేగడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. ఆయా గ్రామాల్లో అంధకారం నెలకొనడంతో ఏఈ సంపత్‌రెడ్డి పర్యవేక్షణలో ట్రాన్స్‌కోసిబ్బంది మరమ్మతులు చేశారు.

✦ **శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ**

జమ్మికుంట: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో ఆదివారం శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాల కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతిసారిలాగే ఈసారి ఉత్సవాలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలు, తదితర అంశాలపై చర్చించారు.

✦ **నియామకం**

గన్నేరువరం: మున్నూరుకాపు సంఘం గన్నేరువరం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు సునీల్ నియామకమయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం సంఘం నాయకులు మానకొండూర్ నియోజకవర్గం అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాలయ్య, సలహాదారులుగా తిరుపతి, నగేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, ఉపాధ్యక్షులుగా ప్రకాశ్, సంతోష్, కార్యదర్శిగా సంపత్, సహాయ కార్యదర్శులుగా పవన్, వెంకన్న, కార్యవర్గసభ్యులుగా జగన్, గాదె మల్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, సంజీవ్, వీరాస్వామి, తిరుపతి, సంతోష్, నరేశ్, తిరుపతి ఎన్నికయ్యారు.

✦ **జీవో 25ను రద్దు చేయాలి**

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 25ను రద్దు చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లతో బోధన ఏలా సాధ్యమని, పేద, మధ్యతరగతి విద్యార్థులను పాఠశాలకు దూరం చేయడమే అవుతుందని ఆరోపించారు. పాఠశాలకు ఇద్దరు టీచర్లు ఉండాలని, 40 మంది కంటే ఎక్కువ ఉన్న ప్రాథమిక పాఠశాలలో పీఎస్‌హెచ్‌ఎం, నలుగురు టీచర్లు ఉన్నప్పుడే ప్రాథమిక విద్య అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, ఇల్లందకుంట మండల ప్రధాన బాధ్యులు సీహెచ్ వేణు, సంపత్, ఉమ, చంద్రశేఖర్, శ్రీని వాస్, కనకం శ్రీనివాస్, బలరాం, సదానందం, రాజయ్య, సమ్మిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్ 1992-93 టెన్త్ విద్యార్థులు



జమ్మికుంట జూనియర్ కళాశాల 1999-2001 విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మానకొండూర్/శంకరపట్నం/జమ్మికుంట: మానకొండూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93, శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 పదో తరగతి విద్యార్థులు, జమ్మికుంట పట్టణంలోని విజ్డమ్ జూనియర్ కళాశాల 1999-2001 విద్యా సంవత్సరం బైపీసీలో విద్యార్థులు చాలా ఏళ్ల ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఫంక్షన్ హాల్, స్కూల్, పాఠశాల ఆవరణల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలను తెలుసుకుంటూ, చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటా రోజంతా సంతోషంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.



కేశవపట్నం జెడ్పీహెచ్‌ఎస్ 2003-2004 టెన్త్ విద్యార్థులు